ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం 20-11-2025
పేజీలు : 5

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



7లో



## ట్యాబ్ ఎంట్రీలు వేగంగా చేయాలి

- ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం
- : జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

3లో

## మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు..?

- ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని వైనం?
- అధికారుల నిర్లక్ష్యమా ముస్తేదారులకు వత్తాసు..?
- బిక్కనూరు లో మత్తు వదిలించే మార్గం లేదా..!
- వార్త రాస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు..?
- లైసెన్స్ లేని దుకాణాలు ఎన్నో వాటిపై చర్యలు శూన్యం..?
- ఎక్సైజ్ శాఖకు తెలియకుండానే నడుస్తున్నాయా..?
- లైసెన్సులు తీసుకోమని ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ శాఖ..?
- లైసెన్స్ లేని దుకాణాలు ఎన్నో...?
- ప్రజాజ్యోతి కల్తీ కల్లు పై ప్రత్యేక కథనం
- వార్త ఆగదు నిజం తాగదు ప్రజాజ్యోతి

9లో






6లో

## గ్రామ ప్రథమపౌరుడి రాక ఖరారైంది..!

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన
# బుట్టి ప్రశాంత్ అందజేసిన



ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్): నవంబర్. 19 :ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామానికి చెందిన కలిగుట సుప్రియ కు సీఎం సహాయనిది కింద అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిది నుండి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారి సహకారంతో నిజామాబాద్ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు బుట్టి ప్రశాంత్ గారి చేతుల మీదుగా మండల కేంద్రంలోని గన్నారం గ్రామానికి చెందిన కలిగోట్ సుప్రియ అనే బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 60 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి కింద వస్తున్న రూపాయలు బాధిత కుటుంబాలకు ఎంతగానో ద్రోహద పడుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎఫ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి

*** టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు బి.మల్లేష్**



ఎడపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (TUCI) జిల్లా ఉపాధ్యక్షుడు బి.మల్లేష్ మాట్లాడుతూ ఆధార్ వివరాల్లో పేరు, సర్‌నేమ్, వయస్సు సరిపోలడం లేదన్న కారణంతో ఈపీఎఫ్ఓ 33 లక్షల కోట్ల పీఎఫ్ మొత్తాలను కార్మికులకు విడుదల చేయకపోవడం తీవ్రమైన అన్యాయం అని అన్నారు. ఆధార్ లేనికాలంలో కంపెనీలు కార్మికుల వివరాలను ఒక విధంగా నమోదు చేయగా, తర్వాత ఆధార్‌లో వేరుగా నమోదు కావడంతో కలతలు వచ్చాయని తెలిపారు. కార్మికులు కష్టపడి జమ చేసిన పిఎఫ్ మొత్తాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పేరుతో పిఎఫ్ నిధులలో 20% షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం, పలు సంక్షేమ పథకాలను రద్దు చేయడాన్ని ఖండించారు. అలాగే, కార్మికులకు పెన్షన్ పెంచుతామని చెప్పి అమలు చేయకపోవడం మోసం అని విమర్శించారు. ఈ సమావేశంలో కె.రాజు, సి.హెచ్.అనిత, ఎస్.లక్ష్మి, నాగమణి, విజయ, రాజమణి, మమత, వసీమా, షబానా, రేష్మ, మైముదా, రజియా, పర్వాన, సల్మా, షాహిన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.



# బైక్ అదుపుతప్పి ఒకరు మృతి

ధర్పల్లి (ప్రజా జ్యోతి) నవంబర్ 19 : ధర్పల్లి మండల్ కోటాలపల్లి మూలమలుపు వద్దఇందల్వాయి మండల్ గౌరారం గ్రామానికి చెందిన బోదాసు రాజేష్‌వయస్సు 17సంసూర ఆకాష్16సం తోకలిసి ఆకాష్ వాళ్ళ నాన్న దుబాయ్ నుండి పంపిన వస్తువులను తీసుకురావడానికి ఆకాష్ యొక్క బైక్ పైన రామారెడ్డి గ్రామానికి వెళ్ళి తిరుగు ప్రయాణంలోమధ్యాహ్నం 12:30 గంటలకు కొటాలపల్లి శివారులో గల మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి కింద పడగా తలకు గాయమై అక్కడికక్కడే రాజేష్ చనిపోయినడు, అతని తల్లి బోదాసు రాజమణిఫిర్యాదు ఇవ్వగా ఎస్సై ఎం కళ్యాణి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.



## నవంబర్ 23న
# మాలల రణభేరి మహాసభను సక్సెస్ చేద్దాం

*** చొక్కం దేవదాసు**

మాక్లూర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : మాక్లూర్ మాణిక్ బండగ్రామ అంబేద్కర్ చౌరస్తాలో మండల మాల మహానాడు అధ్యక్షులు బేగరి రవి ఆధ్వర్యంలో నవంబర్ 23వ తేదీన హైదరాబాదులోని సరూర్నగర్ గ్రౌండ్లో జరిగే మాలల రణభేరి మహాసభ కరపత్రాలను పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చొక్కాం దేవదాసు హాజరై మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు చోక్కం దేవదాసు మాట్లాడుతూ నవంబర్ 23న హైదరాబాదులో జరిగే మాలలరణభేరి మహాసభను విజయవంతం చేసేందుకు మాక్లూర్ మండల పరిసర ప్రాంతాల్లోని మాల సామాజిక వర్గం అంతా పెద్ద ఎత్తున ఈ సమావేశం లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపిరికల్ డాటా లేకుండా కులాలవారీగా చేసిన ఎస్సీ వర్గీకరణను రాష్ట్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నీరడి శంకర్, జిల్లా నాయకులు భూపతి రవి, వినయ్,చంద్రు, నారాయణ, దొడ్డి మోహన్, డిసి గంగాధర్, రెడ్డి, మాల సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# రోడ్లపై దుకాణాలు పెట్టిన 15 మంది వ్యాపారులపై కేసు నమోదు

నిజామాబాద్ రూరల్,నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు, డిచ్పల్లి సిఐ కె. మధు ఆధ్వర్యంలో ఎస్సై ఎండి షరీఫ్, జక్రాన్పల్లి ఎస్సై జి. మహేష్‌తో పాటు 30 మంది పోలీస్ సిబ్బంది కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను చేపట్టారు.ఈ కార్యక్రమంలో డిచ్పల్లి రైల్వే స్టేషన్, బస్టాండ్, మార్కెటింగ్ ఏరియాలో బొమ్మ రంగా తనిఖీలు నిర్వహించారు. రోడ్లపై సామాను పెట్టి వాహనదారులకు అంతరాయం కలిగిస్తున్న 15 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.వాహనాలపై ముమ్మర తనిఖీలు జరిపి, అవసరమైన చోట జరిమానాలు విధించారు. పెండింగ్‌లో ఉన్న చలానాలను కూడా వసూలు చేశారు. అదేవిధంగా, నెంబర్ ప్లేట్లు సరిగా లేని 10 బైకులు, 1 ఆటోను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సిఐ కె. వినోద్ వెల్లడించారు.







## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన
# దామ సుమన్

ఇందల్వాయి, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 19 : ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలోలబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ చెక్కులను రూరల్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు దామ సుమన్ బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 7 గురికి గాని దాదాపు 1,30,000/ వేల రూపాయలు లబ్ధిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు కొండంత అండ అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిజా మాబాద్ మార్కెట్ డైరెక్టర్ దండ్ల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, లక్ష్మణ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ట్యాబ్ ఎంట్రీలు వేగంగా చేయాలి

* ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం
* జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి



మోర్తాడ్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో సకాలంలో బిల్లులు జమ అయ్యేందుకు ట్యాబ్ ఎంట్రీలను వెంటవెంటనే చేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఏర్గట్ల మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కారం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియ అమలు తీరుపై సమీక్ష జరిపారు.కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన సందర్భంగా ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం మిల్లులకు తరలించారు, ఇంకా ఎన్ని లోడ్ల ధాన్యం కేంద్రానికి వస్తుంది, వరి కోతలు పూర్తయ్యాయాతదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలన్నీ వెంటనే పూర్తి చేయాలని అన్నారు.అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ రెవెన్యూ అధికారులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలనిసూచించారు. ఎస్.ఐ. ఆర్ అమలు కోసం 2002, 2025 ఓటరు జాబితాలనుమ్యాపింగ్ చేసి రూపొందించిన వివరాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. మ్యాపింగ్ లో తప్పిదాలు లేకుండా మరోమారు పోలింగ్ కేంద్రం వారీగా క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు. భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. సాదాబైనామా అర్జీలను తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మల్లయ్య, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఐదు సంవత్సరాలు దాటిన విద్యార్థులకు ఆధార్ కార్డు అప్డేట్ చేయించిన సత్యశోధక్ పాఠశాల యాజమాన్యం

నిజామాబాద్ రూరల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలంలో ఉన్న సత్యశోధక్ పాఠశాల యాజమాన్యం ఐదు సంవత్సరాలు దాటిన విద్యార్థులకు ఆధార్ కార్డు వివరాల అప్డేట్ మీసేవ కేంద్రంలో కార్యక్రమాన్ని చేపట్టింది. పిల్లల బయోమెట్రిక్స్ అప్డేట్ తప్పనిసరి కావడంతో, విద్యార్థులు భవిష్యత్తులో ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించేందుకు ముందస్తు చర్యగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు పత్రాల ప్రక్రియలు సులభతరం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం ప్రశంసనీయమని స్థానికులు అభినందిస్తున్నారు.

## జీవితం పై విరక్తితో వృద్ధుని ఆత్మహత్య



బాన్సువాడ ఆర్ సి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : జీవితంపై విరక్తితో వృద్ధుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. ఎస్సై రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నసురుల్లాబాద్ మండలం నెమలి గ్రామానికి చెందిన చిట్టి వీరయ్య(72) కొంతకాలంగా అస్తమతో బాధపడుతున్నాడు. కూతురు పెళ్లి చేయడానికిడబ్బులు లేకపోవడం.. ఆరోగ్యం సహకరించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది అటవీ ప్రాంతంలోచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం పై
# వ్యతిరేకంగా పోస్ట్ కార్డుల ఉద్యమం

నిజామాబాద్ రూరల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో బుధవారం దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను చేస్తున్న ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్-రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీడీదేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం కార్మిక శ్రమను నిర్దాక్షిణ్యంగా దోచుకుంటోందని తీవ్రంగా విమర్శించారు.ఒక్క కార్మికురాలి వద్ద ఒక్క అజారుకు పది రూపాయల చొప్పున వసూలు చేస్తూ, సుమారు 70వేల మంది కార్మికులపై కోట్ల రూపాయల భారం మోపడం దోపిడీకి నిదర్శనమన్నారు.కనీస వేతనాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అధికారుల ముందు చేసిన ఒప్పందాలను పక్కనబెట్టి టేకేదారుల ద్వారా అక్రమంగా వసూళ్లు జరపడం దౌర్జన్యమని తెలిపారు.టేకేదారులు కార్మికుల పక్షాన నిలబడాల్సింది పోయి యాజమాన్యానికి వత్తాసు పలకడం అత్యంత విచారకరమన్నారు. పితారా పేరిట నాసిరకం తినుబండారాలను ఎలాంటి లైసెన్సులు లేకుండా కార్మికులపై బలవంతంగా మోపడం ద్వారా యాజమాన్యం ప్రభుత్వం, కార్మికులిద్దరినీ మోసం చేస్తోందని అన్నారు.అదేవిధంగా, వెయ్యి బీడీలకు సరిపోయే నాణ్యమైన ఆకు, దారం, తంబాకు అందించకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కార్మికులు ఎన్నోదఫాలు ఆందోళనలు చేసినప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని, వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాలను మరింత తీవ్రం చేయాల్సి వస్తుందని ఆర్. రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, ఏఐయుకేఎస్ మండల నాయకులు బి. సర్పంచ్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ఇ. స్వరూప, బీడీ కార్మికులు జి. సులోచన, అద్వాళ పెద్దు, ప్యాట్ల గంగామణి, ఎం. శ్రీలత, జి.మంగమ్మ,ఎం. పద్మ, ఏ. గంగామణి, ఏ. లావణ్య, పి. లక్ష్మి, ఎ. ప్రమీల, కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పరిషత్ పాఠశాలలో
## సోషల్ మీడియా, సైబర్ మోసాలపై అవగాహన

నిజామాబాద్ రూరల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్పాఠశాలలో బుదవారం సిపి ఆదేశాల మేరకు షీటీమ్ ఎస్ఐ స్రవంతి ఆధ్వర్యంలో విద్యార్థినీ-విద్యార్థులకు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఆన్లైన్ సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్రవంతి మాట్లాడుతూ... సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలు, గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. అలాగే యువతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న డ్రగ్స్ విపత్తుపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సతీష్ గౌడ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాకు
## అడ్డుకట్ట వేసేవారే లేరా

ఎడపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : బోధన్, ఎడపల్లి ప్రాంతలలో ఆటోల్లో అక్రమ ఇసుక రవాణా తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. నిబంధనలు ఉల్లంఘిస్తూ నెంబర్ప్లేట్ లేకుండా, పగలు,రాత్రి తేడా లేకుండా అతివేగంతో ఇసుక తరలింపు జరుగుతోంది. అధికారుల కంటికి కనిపించకుండా ఈ అక్రమ రవాణా సాగిపోతుండడం ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇసుక మాఫియా బలపడి, ధైర్య సాహసాలతో రోడ్ల మీద దందా చేస్తుండగా, దీనిపై కట్టడి ఎవరు చేస్తారు? ఎక్కడో ఎవరైనా చూస్తున్నా... ఆపడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. పలు ప్రాంతాల్లో ఆటోల్లో ఇసుక తరలింపు సాధారణంగా మారిపోయింది. పోలీస్ తనిఖీలు, రవాణా శాఖ చర్యలు ఉన్నప్పటికీ అక్రమ రవాణాపై ప్రభావం కనిపించడం లేదు. "అక్రమ ఇసుక రవాణాను ఆపే వారే లేరా?" "అధికారులు ఎందుకు కఠినంగా వ్యవహరించరు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వానికి భారీగా ఆదాయం కోతపడి, రహదారులు దెబ్బతింటుండగా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు మరింత పెరుగుతున్నాయి. వెంటనే చర్యలు తీసుకొని అక్రమ ఇసుక దందాపై అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకోసం
# డిఫెన్సివ్ డ్రైవింగ్ నిర్వహణ

నిజామాబాదు రూరల్: నవంబర్, 19 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్ అలైవ్ అవగాహణ కార్యక్రమాలుపోలీస్ కమిషనర్ వెల్లడి.తెలంగాణ రాష్ట్ర డి.జి.పిఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ కోసంఅరైవ్ అలైవ్ డిఫెన్సివ్ డ్రైవింగ్కార్యాక్రమం నిర్వహించడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య తెలిపారు. ఇందులో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషన రేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల ప్రభావం ప్రతి కుటుంబం మీద ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉంటుందని అట్టి ప్రమాదాలను నివారించడానికి ప్రధానంగా రోడ్లపై అవగాహన పెంచడానికి, ప్రయాణికులు



సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేయడానికి రూపోందించినది అరైవ్ అలైవ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అనినిజామాబాద్ పోలీస్ కమిషనర్పి. సాయి చైతన్య తెలియజేశారు.

*** ఈ రోడ్ సేఫ్టీ ప్రచారంలో**

**దీని ముఖ్య ఉద్దేశ్యాలు**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, సేఫ్ డ్రైవింగ్ అలవర్చడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తగ్గించడం, హెల్మేటు, సీటు బెల్టు వాడకం పెంపు, ఓవర్ స్పీడ్, డ్రైవింగ్ లో మొబైల్ ఫోన్ వాడకం గురించి హెచ్చరికలు, పాదాచారుల భద్రత మొదలగునవి తెలియజేయడం జరుగుతుంది.ఇట్టి " అరైవ్ అలైవ్ " మరియు డిఫెన్సివ్ డ్రైవింగ్ కార్యక్రమాలు ఇక మీదట అన్ని స్కూల్స్, కళాశాలలు, ఆఫీసులలో పనిచేసే వారికి, గ్రామాలలో, రహదారికి ఇరువైపుల గల ప్రధాన జంక్షన్లలో మొదలగు ప్రాంతాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్పి.సాయి చైతన్య తెలిపారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

*** విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేష్**

ఎడపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులు బోధన్ జూనియర్ కాలేజీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం అక్కడే ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేష్ మాట్లాడుతూ పెండింగ్ బకాయిల వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిలిపేయడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి




వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల కన్వాయిలను అడ్డుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల శక్తిని రాబోయే ఎన్నికల్లో చూపిస్తామని తెలిపారు. 6 గ్యారంటీల పేరుతో ప్రజలను, యువతను మోసం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి నిఖిల్, పట్టణ కార్యదర్శి వీరేశ్, విశాల్, నవదీప్, మహేష్, సాయి కృష్ణ, సాయి చరణ్, విఘ్నేష్, మణి తదితరులు సహా సుమారు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతరత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : భారతదేశపు తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళగా పేరు గాంచిన భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం దేశవ్యాప్తంగా వినమ్ర నివాళులు అర్పిస్తున్నారు. సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు బాకారం రవి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1917 నవంబర్ 19న అలహాబాద్లో జన్మించిన ఇందిరా గాంధీ, తన అసాధారణ నాయకత్వం, దృఢ సంకల్పంతో భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. దేశ సమగ్రాభివృద్ధి, జాతీయ భద్రత,



సామాజిక న్యాయ పరిరక్షణ కోసం ఆమె చేపట్టిన నిర్ణయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. దేశాన్ని ప్రపంచ పటంలో శక్తివంతమైన దేశంగా నిలపడానికి కీలక పాత్ర పోషించిన ఈ మహనీయ నేత సేవలను స్మరించుకుంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూలమాలలు సమర్పించి గౌరవించారు.ఇందిరా గాంధీ సిద్ధాంతాలు,ధైర్యసాహసాలు నూతన తరాలకు స్ఫూర్తిదాయకం గా ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# ఎడపల్లిలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఎడపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ సేవాదళ్, బోధన్ నియోజకవర్గ వైస్‌ప్రెసిడెంట్ ఐరండ్ల నవీన్, మల్లెపూల గంగాశేఖర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డల్లా సురేశ్ మహాజన్ మాట్లాడుతూ 1917లో జన్మించిన ఇందిరాగాంధీ దేశ తొలి మహిళా ప్రధానిగా ధైర్యవంతమైన నిర్ణయాలతో దేశ అభివృద్ధికి కృషి చేసారనీ, బ్యాంకుల జాతీయాకరణ, భూసంస్కరణలు వంటి చర్యలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచారని పేర్కొన్నారు. దేశ రక్షణలో పాకిస్తాన్‌పై విజయం సాధించి ప్రపంచం ముందు “ఐరన్ లేడీ”గా గుర్తింపు పొందిన నాయకురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ శంకర్ నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శివరాం ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బుడ్డ పోశెట్టి, యువ నాయకులు రత్నాకర్ రెడ్డి, అల్లాడి శ్రీనివాస్, హబీబ్ భాషా, హుస్సేన్ భాయ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో
# మెరిసిన పేట్ సంగం బాలికలు

గాంధారి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లాలో ఈనెల 17న నిర్వహించిన జిల్లా స్థాయి అస్మిత ఖేలో ఇండియా బాలికల అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరచి పతకాలు సాధించారు. ఈ వివరాలను వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ వెల్లడించారు.పోటీల్లో అండర్-26 విభాగం షాట్‌పుట్ లో ఉష ప్రథమ స్థానాన్ని దక్కించుకుని మేటి ప్రతిభను ప్రదర్శించింది. అండర్-14 విభాగంలోని ట్రాయాథ్లాన్ ‘ఏ’ కేటగిరీలో తేజస్విని తృతీయ స్థానం సాధించగా, అదే వయసు విభాగంలో ట్రాయాథ్లాన్ ‘బి’ లో పోటీపడిన అవంతిక కూడా తృతీయ స్థానాన్ని సాధించి పాఠశాలకు గర్వకారణమైంది. బాలికల్లో క్రీడాభివృద్ధి, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అస్మిత ఖేలో ఇండియా కార్యక్రమం రాష్ట్రం వ్యాప్తంగా వేగంగా ముందుకెళ్తోంది. దాని భాగంగా కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థినులు మెరిసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

## రైతుల ఖాతాల్లో
# పీఎం కిసాన్ 21వ విడత నిధులు జమ

రాజంపేట, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలోని రైతు వేదికలో బుధవారం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత నిధుల జమ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పీఎం కిసాన్ యోజన కింద 21వ విడత నిధులను దేశవ్యాప్తంగా రైతుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. ఈ పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి మొత్తం రూ.6,000 మూడుసార్లుగా (ప్రతి దఫా రూ.2,000) నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 11 కోట్ల మంది రైతులు ఈ పథకం ప్రయోజనం



పొందారని, మొత్తం రూ.3 లక్షల 70 వేల కోట్లకు పైగా నిధులను కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలకే జమ చేయడం రైతు సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాలు అమలు చేస్తున్నారని, అందులో పీఎం కిసాన్ అత్యంత ప్రాముఖ్యమైందని సంపత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బాలకిషన్, సొసైటీ డైరెక్టర్ కుమారి రాములు, మిల్క్ సొసైటీ డైరెక్టర్ పండరి, రైతులు పాల్గొన్నారు.

## రోటరీ మరియు పిఎఫ్ ఐ ఆధ్వర్యంలో
# వీల్ చైర్స్, బెడ్స్ & కుట్టు మిషన్ల పంపిణీ

కామారెడ్డి రూరల్, నవంబర్ 19, ప్రజా జ్యోతి : పీపుల్ ఫర్ ఇండియా వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు గర్గుల్ సమీపంలోని పిఎఫ్ఐ సెంటర్ వద్ద వికలాంగ విద్యార్థులకు వీల్ చైర్స్ మరియు బెడ్స్ అదే విధంగా మహిళలకు కుట్టు మిషన్స్ మరియు కంప్యూటర్ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ గారు, ప్రత్యేక ఆహ్వానితులుగా టి యు ప్రొఫెసర్ లలిత గారు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి గారు విచ్చేశారు. అతిథులు మాట్లాడుతూ రోటరీ మరియు పిఎఫ్ ఐ సంయుక్త సహకారంతో వికలాంగ పిల్లలు, మహిళలు మరియు విద్యార్థుల కోసం అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నామని గతంలో కూడా చాలా పంపిణీ చేసామని అదే విధంగా నేడు కూడా వికలాంగ విద్యార్థుల కోసం



వీల్ చైర్స్ మరియు బెడ్స్ అదేవిధంగా మహిళా సాధికారతకై కుట్టుమిషన్లు మరియు రైతులకు టార్పాలిన్ కవర్లు అదేవిధంగా స్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులు ఉచితంగా నేర్పిస్తున్నామని దీనివల్ల వాళ్ళు స్వశక్తితో పైకి ఎదగడానికి వీలు కలుగుతుందని గ్రామీణ ప్రాంత పేద మధ్యతరగతి మహిళలకు విద్యార్థులకు సహకారంగా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థినుల కోరిక మేరకు పిఎఫ్ఐ సెంటర్ వద్ద గర్గుల్సమీపంలో ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుకు కూడా డిఎమ్ దినేష్ గారు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వై. శంకర్, కార్యదర్శి కృష్ణ హరి రోటరీ సభ్యులు సుధాకర్ మరియు పిఎఫ్ఐ నుంచి అరవింద్ గారు జోసెఫ్ గారు, అనిల్, నవీన్ మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

## బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌ను
## సన్మానించిన గాంధారి మాజీ జెడ్పీటీసి హరలే తానాజీ రావు

గాంధారి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్‌ను గాంధారి మాజీ జెడ్పీటీసి హరలే తానాజీ రావు బుధవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన గాంధారి మండలంలో రైతులు పండించే ప్రధాన పంటలు, వాటికి సంబంధించిన సమస్యలు, మార్కెట్‌లో ఎదురయ్యే ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించామని చైర్మన్ ఆనంద్‌రావు పటేల్ తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించబడినట్లు సమాచారం.






# గ్రామ ప్రథమపౌరుడి రాక ఖరారైంది..!



డా.పోలం సైదులు

రామారెడ్డి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : గ్రామంలో ప్రజాస్వామ్యం వికసించి,అది స్వయం సమృద్ధి సాధించినప్పుడే జాతి అభివృద్ధి చెందుతుందన్నారు. మహాత్మ గాంధీ.అందుకే గ్రామాలలో ప్రజల భాగస్వామ్యంతో స్వయం పాలనగావించడానికి పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటుచేశారు.ఎప్పుడైతే గ్రామాలు అభివృద్ధి చెందుతాయో అప్పుడే రాష్ట్రం,దేశం అభివృద్ధి దిశగా పయనిస్తాయి.గ్రామాభివృద్ధి అనేది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహాయ సహకారాలతో ముడిపడి గ్రామపాలనగావించే గ్రామ ప్రథమపౌరుడు (సర్పంచ్)పై ఆధారపడి ఉంటుంది.

### * బీసీల 42 శాతం రిజర్వేషన్స్ కారణంగా..!

న్యాయపరమైన చిక్కులు తలెత్తడంతో కాస్తా ఆలస్యమైన ఎన్నో అవాంతరాలను అధిగమించి ఎట్టకేలకు ప్రభుత్వం నవంబర్ 17న జరిగిన కేబినెట్ సమావేశంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 1నుండి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించి, డిసెంబర్ రెండవ వారంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. గ్రామాలలో విభిన్న రాజకీయపార్టీలకు చెందిన నాయకత్వం రిజర్వేషన్ పరంగా అభ్యర్థులను ఖరారుచేసి ఇప్పటికే ఎవరికీవారు అంతర్గత ప్రచారకార్యకలాపాలలో నిమగ్నమై ఉండటం గమనించవచ్చు.

### * ఈ ఎన్నికలలో ఎన్నో వింతలు...!

అంటేఒకే కుటుంబానికి చెందిన ఇరువురి వ్యక్తులను అన్నాతమ్ముడు,అన్న చెల్లి,తల్లి కొడుకు,అత్త కోడలు బరిలో నిల్చోవడం లాంటి సంఘటనలను చూడవచ్చు.అలాగే ఈ ఎన్నికలలో ఒకవైపు అధికారపార్టీ తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి,మరొకవైపు ప్రతిపక్షపార్టీ బలోపేతం కావడానికి ప్రయత్నంలో భాగంగా డబ్బు ఏరులై పారనుంది.ఓటర్లను ఆకర్షించడానికి చేయని ప్రయత్నం అంటూ ఉండదు. ఎన్నో నెరవేరలేని హామీలుస్తూ,బ్రతిమిలాడుతూ,భయపెడుతూ,బహుమతులనిస్తూ ప్రచారం చేస్తుంటారు.వాస్తవానికి గ్రామాలలో ఎన్నికయ్యే సర్పంచ్ పైననే గ్రామాభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

### * గ్రామ ప్రథమపౌరుడంటే ఇంటికి..!

పెద్దదిక్కువలేగ్రామానికి పెద్ద. గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించి నిరంతరం వారి క్షేమం, సంక్షేమం, అభి వృద్ధికి పాటుపడుతుండాలి.అంతేగానీ ఏదోహోదాకోసమో ఆర్థికపరమైన వ్యాపారంగా భావించి లక్షలలో ఖర్చుపెట్టి వడ్డీతో సహా సంపాదించుకోవాలనో ఎన్నికలలో పోటీచేయవద్దు.గ్రామప్రజలు సైతం, పార్టీలు, కులాలు,మతాలకతీతంగా డబ్బుకు ఎలాంటి ప్రాధాన్యతనివ్వకుండా, సేవాదృక్పథం కలిగిండి గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకున్ని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.ఏది ఏమైనప్పటికి ఫిబ్రవరి మాసం నుండి యావత్తు తెలంగాణ రాష్ట్రమంతట నూతనంగా సర్పంచులు , ఉపసర్పంచులు మరియు వార్డుమెంబర్లు నియామకం కాబోతున్నారు.కావున వారి విధుల నిర్వహణ,అభివృద్ధిపై సరైన అవగాహన ఏర్పర్చుకొని,గతంలోచరిత్ర సృష్టించిన కొన్ని విషయాలను పరిశీలిస్తూ అవగతం చేసుకుంటూ,ఉదాహరణకు రంగారెడ్డి జిల్లా హాజిపల్లి గ్రామపంచాయతీకి గ్రామ ప్రథమపౌరురాలిగా ఎన్నికై గ్రామంలోని వీదులన్నీ సిమెంట్ రోడ్లతో నిర్మించి,ప్రతివీధికి భూ అంతర్భాగము ద్వారా మురికి కాలువలను నిర్మించి,ప్రతి ఇంటికి మరుగుదొడ్లు కట్టించి,పిల్లలకు పాఠశాలలను,అంగన్వాడీ కేంద్రాలను ,గ్రామపంచాయితీభవనాన్ని,గ్రందాలయాన్నీ నిర్మించి 2008లో అప్పటి దేశ ప్రథమపౌరురాలు (రాష్ట్రపతి ) ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా 'నిర్మల గ్రామ పురస్కారాన్నీ' అందుకున్నారు. అదే సంవత్సరం నవంబర్ మాసంలో రాష్ట్రప్రభుత్వం నుండి 'శుభ్రం' అవార్డు పొందడం అనేది మిగతా గ్రామ ప్రథమపౌరులకు ఆదర్శం. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గంగదేవిపల్లి,కరీంనగర్ జిల్లాలోని రామచంద్రపురం, నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ గ్రామం మరియు మహారాష్ట్రంలోని అహ్మద నగర్ జిల్లాలోని హైవేర్ బజార్ లో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలిస్తే...

* గ్రామ సభలను విజయవంతంగా జరిపి,పలు సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతూ,ఆ సభలలో గ్రామంలోని ప్రతి ఒక్కరిని హాజరయ్యేటట్లు చేసి,గ్రామాభివృద్ధికి కృషి చేశారు.
* గంగాదేవిపల్లిలో 18రకాల వివిధ కమిటీలను గ్రామసభ ద్వారా శుద్ధమైన త్రాగునీరు కమిటీ,పారిశుద్ధ కమిటీ,ఆరోగ్యా కమిటీ,సమాచార కమిటీలు మొదలగు వాటిని ఏర్పాటుచేసి ఎవ్వరికి ఏ విషయంలో సమస్య వచ్చిన,తగిన కమిటీలను సంప్రదించి సులభంగా పరిష్కరించుకునే విదంగా యంత్రాంగాన్నీ ఏర్పాటుచేసి అభివృద్ధికి దోహదపడటం జరిగింది.
* పాఠశాలకువెళ్ళే వయసు వచ్చిన బాలబాలికలను పాఠశాలలలో చేర్పించేటట్లు యంత్రాంగాన్ని తయారుచేసి గ్రామంలో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు కృషిచేస్తూ విజయవంతం కావడం.
* ప్రతిఇంటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందేటట్లు చూడటం.
* జనాభా నియంత్రణలో భాగంగా దంపతులను ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలతో చాలని ప్రోత్సహిస్తూ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేయించడం.
* గ్రామంలోని ప్రతి పసిపిల్లలకు ప్రభుత్వం తరుపున అందించే పోలియో చుక్కలు,టీకాలు,వివిధ వ్యాక్సిన్లు సకాలంలో అందరికి అందేటట్లు చూడటం.
* గ్రామంలోని ప్రతి కుటుంబానికి బ్యాంకులో ఖాతా తెరిచి నగదు నమోదు చేసుకోవడానికి ప్రోత్సహించడం.
* గ్రామంలో పారిశుద్ధానికి అధిక ప్రాముఖ్యతనిస్తూ,ఎవ్వరికి ఎలాంటి అంటూ రోగాలు రాకుండా జాగ్రత్తా పడటం.
* గ్రామంలో అందరి సమేతంగా మద్యపానాన్ని నిషేధించి అభివృద్ధిలో పరుగులు తీసేవిదంగా తీర్చిదిద్దడం అనేది యావత్తు రాష్ట్రానికి ఆదర్శప్రాయంగా నిలిచింది.ఇలాంటి కార్యక్రమాల గురించి సర్పంచ్ బరిలో ఉన్నటువంటి అభ్యర్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరీ ముఖ్యంగా గ్రామాలలో జరిగే ఈ పంచాయితీ ఎన్నికలలో స్నేహపూరిత పోటీని కలిగివుండాలే తప్పా,ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా ఛాలెంజ్ గా తీసుకోని అధికధనాన్ని ఖర్చుచేసి, మధ్యాన్ని ఏరులై పారిస్తూ,తను నష్టపోయి,ఇతరులను ఇబ్బందులపాలు చేయకుండా చూసుకోవాల్సిన భాధ్యత వారిపైనే ఉన్నది .

గ్రామంలోని ప్రజలంతా కలిసికట్టుగా వుండి అభివృద్ధిని కాంక్షిస్తూ,వీలైతే ఇనానామాస్ గా ఎలాంటి ఎన్నికలు లేకుండా నిస్వార్థపరుడిని,గ్రామ క్షేమం,సంక్షేమం,అభివృద్ధిని కాంక్షించే వ్యక్తులను ఎన్నుకోవడం ఎంతో మంచి పరిణామం.ఎలాంటి కక్ష్యలు,కుట్రలు లేకుండా,ఎన్నికల అధికారులతో సహకరిస్తూ,పంచాయితీ ఎలక్షన్ లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన భాధ్యత ప్రతి పౌరుడిపై వున్నది.ప్రశాంత వాతావరణంలో,మరెంతో ప్రశాంతంగా ఎన్నికలలో పాల్గొంటూ ఒక మంచివ్యక్తిని గ్రామ ప్రథమపౌరుడిగా ఎన్నుకోని గ్రామాభివృద్ధికి దోహద పడాలని ఆశిద్దాం.పల్లెల ప్రగతియే దేశాభివృద్ధికి సూచిక.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



రామారెడ్డి నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని రైతు వేదికలో బుధవారం పంపిణీ చేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం రామారెడ్డి మండల అధ్యక్షులు మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల లబ్ధిదారులకు 3 లక్షల రూపాయల ఈ చెక్కులుపంపిణీ చేయడం జరిగింది. దీనికి లబ్ధిదారులు ఎమ్మెల్యే కీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నామాల రవి, ఉపాధ్యక్షుడు లాగల ప్రసాద్, మండల యూత్ ప్రెసిడెంట్ విప్పరి గణేష్, మండల కోఆర్డినేటర్ రంగు రవీందర్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, నర్సింగరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో 9నెలల జైలు

* నేరం చేసిన ఎవ్వరు చట్టం నుండి తప్పించుకోలేరు
* నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ



కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : దొంగతనం కేసులో నిందితుడైన బిక్కనూర్ గ్రామానికి చెందిన భైరవగారి హరీష్ కుమార్కామారెడ్డి స్పెషల్ మొబైల్ కోర్ట్ మెజిస్ట్రేట్ దీక్ష9నెలల జైలుశిక్షతో పాటు రూ.200 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పుచెప్పారు. నిర్మల్ జిల్లాకు చెందిన సుధీర్ కుమార్ చర్చ్ ఫాదర్ గా బిక్కనూర్ గ్రామంలో నివసిస్తున్నాడు. సుధీర్ కుమార్ అక్టోబర్ 10, 2024న తన ఇంటికి తాళంవేసి కుటుంబ సభ్యులతో అతని స్వగ్రామమైన నిర్మల్ జిల్లాకు వెళ్ళాడు.అక్టోబర్ 11, 2024న తిరిగి ఇంటికి రాగా ఇంటి తాళం పగలకొట్టి ఉంది.ఇంట్లోని 3తులాల బంగారం, 15తులాల వెండి వస్తువులు పోయినట్లు బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.పరిశోధనలో భాగంగా కాలనీ వాసులను విచారించినప్పటికీ ఎలాంటి ఆధారాలు లభించలేదు.అనంతరం గ్రామంలోని చుట్టుప్రక్కల ప్రాంతంలో గల సీసీ కెమెరా లో లభించిన ఆధారాల మేరకు నిందితుడు వేరే జిల్లాలో దొంగతనం కేసులలో జైల్లో నిందితుడు గా వుండడంతో అతని పై సరియగు ఆధారాలతో నిందితుడు అయిన భైరవగారి హరీష్ కుమార్ తండ్రి వెంకటేష్ పై అభియోగ పత్రం వేయడం జరిగింది, కోర్టు అన్ని ఆధారాలను పరిశీలించి మరియు నిందితుడు నేరాన్ని ఒప్పుకోవడంతో నిందితునికి 9 నెలల జైలు శిక్ష మరియు రూ.200 ఫైన్ విధించారు.నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రఅభినందించారు.



# అధిక చలి తీవ్రతతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ వో హిమబిందు

నాగిరెడ్డిపేట్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :జిల్లాలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరగడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలిని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ వో హిమబిందు సూచించారు.బుధవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న ఓపి సేవలు,ఆసుపత్రి రికార్డులు,అన్ని రకాల వైద్య సేవల రికార్డులు పరిశీలించారు. వైద్య అధికారి,సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.చలి కాలంలో ముఖ్యంగా రాత్రి వేళల్లో చలి ఎక్కువగా ఉంటుందని, వృద్ధులు,పిల్లలు చలినుంచిజాగ్రత్తగాఉండాలని,వృద్ధులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.జాతీయ స్థాయిలో 30 సంవత్సరాల పైబడిన వ్యక్తులకు బీపీ,షుగర్,లాంటి పరీక్షలకు నిర్వహించి రోగులకు సరైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సృజన్ కుమార్,సిహెచ్వోఠాగూర్, హెచ్ ఈ వో గోవిందా రెడ్డి, సూపెర్వైసర్ లుసునంద,సుభాషిణి, అనిల్ డేవిడ్, పార్మాసిస్టుజయశ్రీ, స్టాఫ్ నర్సు మానస పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: డి ఎ వో

సదాశివనగర్, నవంబర్19 (ప్రజాజ్యోతి) : సదాశివనగర్ మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. లైసెన్స్ లేకుండా దుకాణాలు నడపవద్దని సూచించారు. ఎరువులు విత్తనాలు అమ్మితే రైతులకు ఖచ్చితంగా రసీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏ డి ఏ సుధామాధురి, ఏవో ప్రజాపతి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి కవిత, మండలంలోని ఎరువుల విత్తనాల డీలర్లు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సదాశివనగర్,నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :సదాశివనగర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అడ్లూరు ఎల్లారెడ్డి, అమర్ల బండ ధర్మారావుపేట్, కల్వరాల్ కుప్రియాల్, లింగంపల్లి, మర్కల్, మోడెగాం, సదాశివనగర్, ఉత్నూర్, తిమ్మాజివాడి, వజ్జాపల్లి, వజ్జాపల్లి తండా గ్రామాల 31 మంది లబ్ధిదారులకు 31 లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులు, సుమారు 7 లక్షల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తహశీల్దార్ ఆకుల సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో సి డి సి చైర్మెన్ మొహమ్మద్ ఇర్షాదుద్దీన్, ఎ ఎమ్ సి చైర్మెన్ సంగ్యా నాయక్, సెవాదల్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు మర్రి సదాశివారెడ్డి, తీపిరిశెట్టి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగారెడ్డి, గ్రామ అధ్యక్షుడు చిందం రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాసరెడ్డి, నాయకులు కవిన్, మహేందర్ రెడ్డి, వడ్ల రాజేందర్, కటికే రమేష్, మార రమేష్ రెడ్డి, బీరయ్య, పెసరి సాయిలు,, ఎడ్ల గంగారం,సాయిలు, గాదె చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

రామారెడ్డి నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండలం స్కూల్ తండాలోని సలావత్ సరోజ కి ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కును రామారెడ్డి మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితులకు అందించడం జరిగింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం ఆర్ఎఫ్ చెక్కులు గాని కళ్యాణ లక్ష్మి చెక్కులు గాని వెంట వెంటనే అందిస్తూ బాధితులకు అండగా నిలు స్తున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, సల్మాన్,బండి ప్రవీణ్,దయానంద్, శంకర్, ఇర్షద్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీలను మోసం చేసిన

# కాంగ్రెస్ ప్రభుత్వం

సదాశివనగర్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక మరోసారి మోసానికి పాల్పడుతున్నారని బీసీ నాయకులు ఆరోపించారు. బుధవారం పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పడంబీసీలను వంచించడమే అన్నారు. బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయడంలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ పార్టీ తిరిగి స్థానిక సంస్థలకు పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు బడుగు బలహీన వర్గాల ఓట్ల కోసం అధికారం చేపట్టిన తర్వాత ఇతరుల మీద నెపం నెట్టేసి చేతులు దులుపుకుంటున్నరూ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అన్ని వర్గాలను మోసం చేసిన విధంగానే బీసీలను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, జిల్లా బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్, రజక సంఘం జిల్లా నాయకుడు చాకలి లింగం, ఆర్య క్షత్రియ సంఘం నాయకుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలను

# సందర్శించిన ఆర్ ఎల్ సీ అబ్దుల్ బషీర్



ఎల్లారెడ్డి, (లింగంపేట్), నవంబర్ 19(ప్రజా జ్యోతి) : లింగంపేట్ మండల కేంద్రంలో గల తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను బుధవారం ఉమ్మడినిజామాబాద్ జిల్లా ప్రాంతీయ స్థాయి సమన్వయ అధికారి ఆర్.ఎల్.సీ.అబ్దుల్ బషీర్ సందర్శించారు. విద్యార్థులను కలిసి వారికి అందుతున్న వసతులువిద్యాబోధనపై చర్చించారు. విద్యార్థులు త్వరలో జరుగబోయే వార్షిక పరీక్షలకు సరియైన ఆణాళికలో సన్నద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థుల అభివృద్ధిక కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాలలోని వసతులురికార్డులను పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. పాఠశాలలో సరియైన విధంగా నిర్వహిస్తూ ఆదర్శ పాఠశాలగా రూపొందించి గత 5 సంవత్సరాలుగా విశేష కృషి చేస్తున్నప్రిన్సిపల్ పి.వెంకట రాములును అభినందించారు. పాఠశాల తన విజయ పరంపరను కొనసాగించాలని ఆకాంక్షించారు.



## అటవీను పెంచేందుకు

# నాటిన మొక్కలను సంరక్షించాలి

నాగిరెడ్డిపేట్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):అటవీని పెంచేందుకు గత సంవత్సరం క్రితం నాటిన మొక్కలను సంరక్షించాలని అటవీ శాఖ అధికారులకు రాష్ట్ర అటవీ శాఖ విజిలెన్స్ అధికారులు సూచించారు. బుధవారం నాగిరెడ్డిపేట్ రేంజ్ పరిధిలో గత సంవత్సరం నాటిన మొక్కలను రాష్ట్ర అటవీ శాఖ విజిలెన్స్అధికారివీరేశం ఆధ్వర్యంలో వారిబృందం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ రేంజ్ పరిధిలో గల తాండూర్ గేటు వద్ద 25 ఎకరాల్లో 18 రకాల జాతులకు చెందిన 11 వేల 600మొక్కలను నాటగా మొక్కలు బాగా వృద్ధిచెందినందుకు అధికారులను అభినందించారు. అనంతరం మాల్తూ మ్మెద గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అటవీ శాఖ అధికారి వాసుదేవ్, సిబ్బంది రవికుమార్,నవీన్,సమ్రీన్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలను వేగవంతం చేయాలి

*** తహసీల్దార్ ప్రేమ్ కుమార్**



ఎల్లారెడ్డి, నవంబర్ 19(ప్రజా జ్యోతి) : ధాన్యం కొనుగోళ్లలను వేగవంతం చేయాలని ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని హాజీపూర్ తాండ, లక్ష్మాపూర్ గ్రామంలోనిధాన్యం కొనుగోలు కేంద్రాన్నిఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 17 శాతం లోపు తేమ వచ్చేలా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం వివరాలు ఏ రోజు ఆరోజే ఆన్ లైన్ ల్లో ఎంట్రీ చేయాలని, అలాగే ట్యాబ్ ఎంట్రీ వేగం పెంచాలని అయ కేంద్రాల సెంటర్ ఇంచార్జిలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, రైతులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మినీసమావేశం

: ఆశిష్ సాంగ్వన్

* **ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు**
* **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**
* **మూడు మండలాల ఎంపీడీవోలతో కలెక్టర్ సమావేశం**
* **ఇందిరమ్మండ్ల నిర్మాణంలో బిక్కనూరు ముందంజలో**



భిక్కనూరు నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్పర్యవేక్షణ చేస్తూనే.. సంబంధిత అధికారులతోసమీక్షసమావేశాన్నిఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బుధవారం రోజు మద్నూర్, ఎల్లారెడ్డి,బిక్కనూరు మండలాల లోని ఇందిరమ్మండ్ల పురోగతి పై ఆరా తీసి మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గురించి అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా లబ్ధిదారులకు నిధులుసకాలంలో మంజూరు అవుతున్నాయా? లేదా? అనే విషయాన్ని సంబంధించిన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మద్నూర్ మండలంలో మొత్తం 626 ఇండ్లు మంజూరు కాగా, అందులో 426 నిర్మాణంలో ఉన్నాయని, ఎల్లారెడ్డి మండలంలో 337 మంజూరు కాగా, 327 నిర్మాణంలో ఉన్నాయని, అదే విధంగా భిక్కనూరు 669 మంజూరు కాగా, 650 నిర్మాణం జరుగుతున్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కలెక్టర్ కి తెలియజేశారు.నిర్మాణం చేపట్టని వారికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చి నిర్మాణ పనులు చేపట్టే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రజల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలిపాడు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయాలలో గ్రామ పెద్ద మనుషుల జోక్యం ఉండకూడదని ఆదేశించాడు. ఏ సమస్య నైనా అధికారులే స్వయంగా పరిష్కరించాలని సూచించాడు. ఇందిరమ్మఇండ్ల నిర్మాణ వేగవంతంలో భిక్కనూరు మండలం ముందంజలో ఉందని, లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ, ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసినమండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డిని కలెక్టర్ అభినందించాడు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ, సి ఈ ఓ చందర్, పి ఎల్ పి ఓ మరియు తదితర అధికారులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణకే షీటీంలు

ఎల్లారెడ్డి, నవంబర్ 19(ప్రజా జ్యోతి) : మహిళల రక్షణకోసం షీటీంలు పనిచేస్తున్నాయని షీటీం సభ్యులు శ్రీశైలం,సుప్రజా అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు, మహిళ రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణ కోసం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలు, జన సమీకరణ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీటీం నిరంతరం ఉంటుందన్నారు. ఎవరైనా వే zధిం zపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 8712686094 నెంబర్కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ల ద్వారా మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం అందించాలన్నారు.కార్యక్రమంలో షీటీం సభ్యులు శ్రీశైలం, సుప్రజా, కళాశాల ప్రిన్సిపాల్ నిజాం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 19, ప్రజా జ్యోతి : గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రం లోని ఆర్బీనగర్ రైల్వే కమాన్ సమీపంలో మంళవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. మృతుని వయస్సు 50 ఏళ్ల వరకు ఉంటుందన్నారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. తెలుపు రంగు బనియన్, షర్టు, వేసుకుని ఉన్నాడు. ఒంటిపై జంజనం ఉంది. ప్రమాదమా, ఆత్మహత్యనా తెలియరాలేదు. మృతుడిని ఎవరైనా గుర్తు పడితే కామారెడ్డి రైల్వే పోసులను సంప్రదించాలని కోరారు.

# మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు..?

బిక్కనూర్, నవంబర్ 19. (ప్రజాజ్యోతి): బిక్కనూర్ మండల వ్యాప్తంగా కల్లు కాంపౌండ్ లో విచ్చలవిడిగా కల్తీ మాఫియా పేట్రేగిపోతోంది. ఇట్టి విషయంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం గా నిజాలను వెలికి తీస్తున్న సందర్భం. ఉన్నది ఉన్నట్టుగా వార్త రాస్తే పట్టించుకునే అధికారులే కరువయ్యారు.? ఇంతకీ జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు వాపోతున్నారు. ఇంత జరిగినా పట్టించుకునే అధికారులు కరువయ్యారా లేక ముస్తేదారుల ముసుగులో ఈ కల్తీ మాఫియా అండదండలతో అధికారులు సర్దిమదుగుతున్నారా..? అనే కోణంలో ప్రశ్నిస్తున్న ప్రజలు వాస్తవానికి కోట్ల రూపాయల లో నకిలీ దందా..?

* **ముఖ్యంగా మండల కేంద్రంలో..?**

గత కొన్ని రోజుల క్రితం. మండలంలోని ఏరులై పారుతున్న కల్తీకల్లు పై ప్రభుత్వం కట్టడి చేసింది అంతేగాక అక్కడ ఉన్న ప్రజలు అవస్థకు గురైంది ప్రభుత్వం యంత్రాంగం హుటాహుటిన పరుగులెచ్చారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఎక్సైజ్ శాఖ మందలించారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని కల్తీకల్లు పై కాంప్రమైజ్ అయ్యేదే లేదు అనే రీతిలో ఒకప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా పాలన అధికారులు కూడా గట్టిగానే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కల్లుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్తీ కల్లు ను అరికట్టాలని ఆంక్షలు విధించారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి..?**

అధికారకులకు మాత్రం దండిగా అందుతున్నాయా? చుట్టూ వాతావరణం ప్రజల ఇళ్ల మధ్యలో ఈ కళ్ళు దుకాణం నడుపుతున్నారు. కల్లు తాగిన మందు బాబులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆడ మగ అనే వ్యత్యాసం చూపకుండా వయసుతో సంబంధం లేకుండా మందుబాబుల ఆగడాలు రెచ్చిపోతున్నాయి.

**దీనంతటికీ కారణం ఏమిటి..?**

ఈ కల్లు కాంపౌండ్ ని ఇక్కడ నుండి ఊరికి దూరాన ఉంచాలి. అదేవిధంగా కల్తీ లేని కళ్ళు అమ్మాలి. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి దుకాణాలను నడిపించాలి. కానీ అలా కాకుండా అధికారుల అండదండలతో రెచ్చిపోయిన కల్తీ మాఫియా కోట్లకు పరిగెత్తుతున్నారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖ నిదురపోతుందా..? కేవలం శాంతి లకు మాత్రమే ప్రెస్ నోట్ రిలీజ్..! తర్వాత అంతా ఉత్తుత్తి.. శాంపిర్ల సేకరణ పై ఆంక్షలు మర్చిపోతారు. ఇప్పటివరకు ఇంత జరుగుతున్న ఏ ఒక్క దుకాణం పైన కూడా కేసు నమోదైన దాఖలాలు లేవు..?

* **కారణం ఏమిటి ఎందుకు ఎలా..?**

అంతా అధికారుల అండదండ.! ఇంకా చెప్పుకుంటూ పోతే విచక్షణ రహితంగా కల్తీకల్లు అమ్మడం వలన నేటి బాలలే రేపటి పౌరులు కాస్త పెడదారి పట్టి చెడు వ్యసనాలకు బానిస అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగ స్పందిస్తారా లేదా..? అని ప్రశ్నిస్తున్నా బిక్కనూరు మండల పరిధిలోని కల్లు కాంపౌండ్ లో విచ్చలవిడిగా కల్తీ మాఫియా పేట్రేగిపోతోంది. ఇట్టి విషయంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం గా నిజాలను వెలికి తీస్తున్న సందర్భం. ఉన్నది ఉన్నట్టుగా వార్త రాస్తే పట్టించుకునే అధికారులే కరువయ్యారు.? ఇంతకీ జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు వాపోతున్నారు. ఇంత జరిగినా పట్టించుకునే అధికారులు కరువయ్యారా లేక ముస్తేదారుల ముసుగులో ఈ కల్తీ మాఫియా అండదండలతో అధికారులు సర్దిమదుగుతున్నారా..? అనే కోణంలో ప్రశ్నిస్తున్న ప్రజలు వాస్తవానికి కోట్ల రూపాయల లో నకిలీ దందా..? అధికారకులకు మాత్రం దండిగా..మ్యామ్యాలు? అందుతున్నాయా? కల్లు దుకాణలు నడుపుతున్నారు. కల్లు తాగిన మందుబాబులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆడ మగ అనే వ్యత్యాసం చూపకుండా వయసుతో సంబంధం లేకుండా మందుబాబుల ఆగడాలు రెచ్చిపోతున్నాయి. దీనిపై జిల్లా పాలనాధికారి స్పందిస్తారా లేదా వేచి చూడాలి..?

